## అభ్యసనాభివృద్ధి కార్యక్రమం (LEP)
## నిరంతర సమగ్ర మూల్యాంకనం (CCE)

# పాఠశాలలో ప్రదర్శించవలసిన చార్టులు మరియు నిర్వహించవలసిన రికార్డులు మరియు రిజిష్టర్లు

**1. ఛార్టులు**

1. LEPలో వుండే ప్రధానమైన అంశాలు తెలిపే ఛార్టు
2. CCE ప్రకారం విషయవారీగా విద్యా ప్రమాణాలు తెలిపే ఛార్టు.
3. CCE నిర్వచనం తెలిపే ఛార్టు.
4. మదింపు విధానాలు తెలియజేసే ఛార్టు (Formative & Summative)
5.

| నిర్మాణాత్మక మూల్యాంకనం | | |
|---|---|---|
| July | - | FA1 |
| Sept | - | FA2 |
| Dec | - | FA3 |
| Feb | - | FA4 |

| సంగ్రహనాత్మక మూల్యాంకనం | | |
|---|---|---|
| October | - | SA1 |
| April | - | SA2 |

6. **CCE లో సామర్థ్యాలు అంచనా వేయడానికి <u>మదింపు సాధనాలు</u> తెలిపే ఛార్టు.**
(పరిశీలన, ప్రశ్నించడం, జట్టుపని, పోర్ట్‌ఫోలియో అనెక్‌డోట్స్, ప్రయోగాలు, చెక్‌లిస్ట్, క్విజ్, ఇంటర్వ్యూ, ఇంటిపనులు, ప్రదర్శనలు, ప్రాజెక్టుపని మొదలగునవి.)
7. **CCE లో సామర్థ్యాలు అంచనావేయడానికి <u>ఆధారాలు</u> తెలిపే ఛార్టు**
(ఉపాధ్యాయుని డైరీ, పిల్లల డైరీ, నోటు పుస్తకాలు, పోర్ట్ ఫోలియోలు, అనెక్‌డోట్స్, ప్రాజెక్టు రిపోర్టులు, జట్టులో చేసిన కృత్య పత్రాలు, జవాబు పత్రాలు, పాఠ్య పుస్తకాలు మొ.నవి.)
8. **SMC** సభ్యుల పేర్లు తెలిపే ఛార్టు
9. బాలల సంఘాలలో వుండే విద్యార్థుల పేర్లు తెలిపే ఛార్టు (కమిటీల వారీగా)
10. ప్రతి తరగతియందు వర్ణమాల ఛార్టు, గుణింతాల ఛార్టు, ఒత్తుల ఛార్టు
11. తరగతివారి కాల నిర్ణయ పట్టిక తెలిపే చార్టు

**II. ఉపాధ్యాయుల సంసిద్ధత :**

1. వార్షిక ప్రణాళిక తయారుచేసుకొని నిర్ణీత సమయంలో సిలబస్ పూర్తి చేయడం.
2. టీచర్ డైరీనందు ఏరోజు కారోజు బోధన అభ్యసన కృత్యాలు రాసుకొని అమలుచేయడం.
3. **TLM** (తరగతి వారీగా ఎప్పటికప్పుడు క్రొత్త అంశాలతో ప్రదర్శించాలి)
4. విద్యార్థుల నోట్ పుస్తకాలను ఎప్పటికప్పుడు సరిదిద్దాలి.
5. కాల నిర్ణయ పట్టికలను అన్ని తరగతులకు తయారుచేసి ప్రదర్శించబడి, అమలులో ఉండడం.
6. ప్రయోగాలు / క్షేత్ర పర్యటనలు / ప్రాజెక్టు పనులు నిర్వహిస్తుండటం.
7. ప్రతి రోజు రేడియో పాఠాలు వినిపించడం. విద్యార్థుల ప్రతిస్పందనలు రిజిష్టరులో నమోదు చేయడం.
8. **CCE** ఆధారంగా ప్రశ్నాపత్రాలను ఉపాధ్యాయుడు స్వయంగా తయారుచేసుకొని వాటిని భద్రపరచాలి.
9. ప్రతిరోజు పాఠశాల ప్రార్థనకు విద్యార్థుల తల్లిదండ్రులు లేదా గ్రామ పెద్దలను ఎవరో ఒకరిని హాజరు అయ్యేటట్లు చేయాలి. వీలైతే వారిచే పిల్లలకు సందేశం ఇప్పించాలి.
10. ప్రతి పాఠశాలనందు "సలహాల పెట్టె" (Suggestion Box) ను పెట్టించి, ఆ పెట్టెను **SMC** సమావేశాలలో తెరిపించి, అందులో పేర్కొన్న సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలి. అదే విధంగా వారు చేసిన సూచనలు అమలు పరిచే ప్రయత్నం చేయాలి.

## III. రికార్డులు మరియు రిజిష్టర్లు :

1. **AGR** (అకడమిక్ గైడెన్స్ రిజిష్టరు)
2. SMC సమావేశాల రిజిష్టరు.
   (పిల్లల ప్రగతి – ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు – మధ్యాహ్న భోజన పథకం – నిధుల వినియోగం – ఇతర విషయాలు గురించి చర్చించి వివరాలు నమోదు చేయాలి)
3. CCE ఆధారంగా విద్యార్థుల ప్రగతి నమోదు రిజిష్టరు (తరగతి వారీగా)
4. పాఠశాల ప్రగతి నమోదు రిజిష్టరు
5. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమీక్షా సమావేశం రిజిష్టరు
   (ప్రతినెల 1, 3వ శనివారంనాడు అంశాల వారీగా సమీక్షించి వివరాలు నమోదు చేయాలి)
6. రేడియో పాఠాల నమోదు రిజిష్టరు
7. ప్రధానోపాధ్యాయుల మానిటరింగ్ రిజిష్టరు
8. పరీక్షలకు సంబంధించి పిల్లల సమాధాన పుస్తకాలు
9. ప్రోపగాండ రిజిష్టరు
10. విద్యార్థుల ప్రగతి పత్రాలు
11. పిల్లల ప్రాజెక్టు పనుల నమోదు రిజిష్టరు
12. మాడ్యూల్స్ రిజిష్టరు
13. **విద్యార్థులకు నిర్వహించిన వివిధ అంశాలు తెలిపే రిజిష్టరు**
    ఎ) సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వివరాలు రికార్డులో నమోదు చేయడం
    బి) ప్రాముఖ్యతగల రోజులలో కార్యక్రమాలు నిర్వహించి వివరాలు రికార్డులో నమోదు చేయడం.
    సి) నిర్దేశించిన రోజులలో పిల్లలకు 'ఆటల పోటీలు', క్విజ్‌లు, ఇతర పోటీలు నిర్వహించి వివరాలు రికార్డులో నమోదు చేయడం.
14. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల పనితీరు సూచికలు అమలుపరిచే రిజిష్టరు.

## III. పాఠశాల కార్యక్రమాలు :

గత కొన్ని సంవత్సరాల నుంచి కొనసాగుతున్న వినూత్న కార్యక్రమాలను 2012–13 నుండి **పాఠశాల కార్యక్రమాలుగా** మార్చబడినవి.

1. **గోడ పత్రిక : – ప్రతిరోజు నిర్వహిస్తూ, వారానికి ఒకసారి అంశాలవారీగా పుస్తకరూపంలో మార్చి గ్రంథాలయానికి అందించాలి.**
2. **పోస్ట్‌బాక్స్ :** ప్రతి శనివారం పోస్ట్‌బాక్స్‌లోని ఉత్తరాలను పిల్లలచే చదివించాలి.
3. **తరగతిగది గ్రంథాలయం :** పిల్లల స్థాయికి, తరగతికి తగిన గ్రంథాలయ పుస్తకాలు పిల్లలకు అందుబాటులో ఉంచి రీడింగ్ పిరియడ్‌నందు చదివించాలి. ఒక్కొక్క విద్యార్థి కనీసం నెలకు 3 కథల పుస్తకాలు చదవాలి.
4. **పిల్లల డైరీ :** అందరు విద్యార్థులు ప్రతిరోజు డైరీలు వ్రాయాలి. పిల్లలు తాము చదివిన కథ గురించి తప్పక రాయించాలి. తమకు నచ్చిన, నచ్చని అంశాలు వ్రాసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి.
5. **బాలల సంఘాలు :** బాలల సంఘాలలో ఉన్న విద్యార్థులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. వారికి వారి బాధ్యతల గురించి ఖచ్చితంగా తెలిపి నిర్వహింపబడుతూ ఉండాలి.
6. నిజాయితీ పెట్టె
7. పిల్లల ఫోర్ట్ పోలియోలు
8. అనేక డోట్స్ (ప్రత్యేక వివరాలు నమోదు రిజిష్టరు)
9. **బాలల హక్కుల పరిరక్షణ క్లబ్ :** తరగతికి ఇద్దరు చొప్పున విద్యార్థులను ఎంపికచేసి బాలల హక్కుల పరిరక్షణ క్లబ్ ఏర్పాటు చేయాలి. **H.M.** ఛైర్మన్‌గా ఒక ఉపాధ్యాయుడు కన్వీనర్‌గా ఉండి ఈ క్లబ్‌ని పర్యవేక్షించాలి. పేర్లను పాఠశాలలో ప్రదర్శించాలి.
10. **పర్యావరణ పరిరక్షణ క్లబ్ :** **H.M.** ఛైర్మన్‌గా, ఒక ఉపాధ్యాయుడు కన్వీనర్‌గా ఉండాలి. ప్రతి తరగతి నుండి ఒక విద్యార్థికి పర్యావరణ మిత్ర సభ్యునిగా ఎంపిక చేసి కార్యక్రమాలు నిర్వహించాలి.

## IV. వినూత్న కార్యక్రమాలు :

1. **కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలను నమోదు చేయడం**

ప్రతి పాఠశాల **సిక్స్ కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణమాపకాన్ని** కొనుగోలు చేసి దానిద్వారా ఉష్ణోగ్రతలు నమోదు చేయాలి. మరుసటిరోజు ప్రార్థనలో సమాచార కమిటీవారు చదివి వినిపించాలి. తర్వాత వాటి వివరాలు డిస్ప్లే బోర్డు లేదా చార్టుపై నమోదు చేసి ప్రదర్శించాలి.

2. **వర్షపాతం నమోదు చేయడం :-** ప్లాస్టిక్ బాటిల్‌తో వర్షమాపనిని రూపొందించుకొని పాఠశాలలో వర్షం పడేచోట పెట్టాలి. వర్షం పడిననాడు ఎంత వర్షపాతం నమోదయ్యిందీ చూసి వివరాలు చార్టుపై నమోదుచెయ్యాలి. సమాచార కమిటీ వారు ప్రార్థనలో వర్షపాత వివరాలు చదివి వినిపించాలి.

### "వాతావరణం - వివరాలు" నమూనా ఛార్టు / రిజిష్టరు

పాఠశాల పేరు : ........................................ మండలం :................................

జిల్లా :.................................... నెల :..................................

| తేది | కనిష్ఠ ఉష్ణోగ్రత | గరిష్ఠ ఉష్ణోగ్రత | వర్షపాతం |
|---|---|---|---|
| | | | |

3. **వివిధ కాలాలలో వచ్చే వ్యాధులు, వ్యాధికి గురయిన వారి సంఖ్య నమోదు చేయడం :** ఆరోగ్య–పరిశుభ్రత కమిటీవారు ఈ వివరాలు సేకరించి నమోదు చేయాలి. ఒక విద్యార్థి ఎన్నిసార్లు అనారోగ్యానికి గురైతే అన్నిసార్లు ఆరోగ్యకార్డులో నమోదు చేయాలి. ఆరోగ్య కార్యకర్తకు వివరాలు చూపించాలి. వ్యాధులకు గురైన విద్యార్థుల సంఖ్యా వివరాలు క్రింది పట్టికలో నమోదు చేయాలి.

### "విద్యార్థుల ఆరోగ్య స్థితి" - నమూనా ఛార్టు / రిజిష్టరు

పాఠశాల పేరు : ........................................ మండలం :................................

జిల్లా :.................................... విద్యా సం.:................................

| నెల | జ్వరం | తట్టు, అమ్మవారు | గవద బిళ్ళలు | కండ్లకలక | విరేచనాలు, వాంతులు | వడదెబ్బ | చర్మ వ్యాధులు | ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

4. **కంపోస్టు గుంట నిర్వహించడం :-** పరిశుభ్రత కమిటీవారు దీనిని నిర్వహించాలి. పాఠశాలలో ఒక మూలన కంపోస్టు గుంటను తవ్వాలి. రాలిన ఆకులు, చెత్త, మధ్యాహ్నన భోజన వ్యర్థ పదార్థాలను ఇందులో వేయాలి. ప్రతిరోజు ఒక మట్టిపొరను ఈ పదార్థాలపై వేయాలి.

5. **ఇంకుడు గుంట నిర్వహించడం :-** పాఠశాలలో ఒక మూలన ఇంకుడు గుంట తవ్వాలి. కంకర రాళ్లు, ఇసుక, సున్నపు ఇసుకతో తయారుచేయాలి. వాననీరు, వాడిన నీరు ఈ గుంటలోకి వెళ్ళేటట్లు చూడాలి.

6. **ప్లాస్టిక్, థర్మాకోల్ వినియోగించకపోవడం** : ఏ పాఠశాలలో కూడా ప్లాస్టిక్, థర్మాకోల్‌తో తయారుచేసిన వస్తువులు వాడరాదు. థర్మాకోల్‌తో చేసిన **TLM** ఉపయోగించరాదు.

**'ప్లాస్టిక్, థర్మాకోల్ రహిత పాఠశాల'** అనే బోర్డు బడిబయట ప్రదర్శించాలి.

## బాలల హక్కుల పరిరక్షణ క్లబ్ చేయు పనులు

1. పిల్లలను పేర్లతో పిలవడం, శారీరక, మానసిక హింసలేకుండా చూడడం, వివక్షత చూపకపోవడం, అందరికి సమాన అవకాశాలు కల్పించడం, ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల శ్రద్ధ వహించడం వంటివి ఈ క్లబ్ చేయాలి.
2. పిల్లలను, పిల్లల అభిప్రాయాలను గౌరవించాలి. అభ్యసనంలో పిల్లల భాగస్వామ్యం పూర్తిస్థాయిలో ఉండాలి.
3. పిల్లల భాగస్వామ్యంలో పాఠశాల కార్యక్రమాల రూపకల్పన అమలు జరగాలి.
4. బాలల హక్కులను పాఠశాలలో ప్రదర్శించాలి.
5. తల్లిదండ్రులకు బాలల హక్కులపై అవగాహన కల్పించాలి.

## ఈ క్రింది బాలల హక్కులను ప్రతి పాఠశాల గోడపై వ్రాయించాలి

1. సంపూర్ణ ఆరోగ్యంతో ఉండే హక్కు
2. నాణ్యమైన ఉచిత విద్య పొందేహక్కు
3. ఆడుకునే హక్కు, వినోదం పొందే హక్కు
4. పరిశుభ్రమైన తాగునీరు పొందే హక్కు
5. పోషకాహారం పొందే హక్కు
6. గౌరవాన్ని పొందే హక్కు
7. సమానత్వపు హక్కు
8. భావవ్యక్తీకరణ హక్కు
9. సమాన విద్యావకాశాలు పొందే హక్కు
10. స్వేచ్ఛగా ఆలోచించే హక్కు
11. మానసిక, శారీరక వేధింపుల నుండి విముక్తి పొందే హక్కు
12. ప్రేమ, అప్యాయతలను పొందే హక్కు, సామాజిక భద్రత పొందే హక్కు

## పర్యావరణ పరిరక్షణ క్లబ్ చేయు పనులు

1. ప్రతి తరగతి గదిలో చెత్తబుట్టను ఏర్పాటు చేయడం
2. దుమ్ము, బూజు లేకుండా తరగతి గదులు శుభ్రంగా ఉండునట్లు చూడడం.
3. పాఠశాల ఆవరణలో మొక్కలు పెంచి, నీరు పోయడం
4. నీటిని వృధాచేయకుండా చూడడం
5. పర్యావరణ అంశాలపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించడం
6. పర్యావరణ ప్రాధాన్యత రోజులలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం.